17 వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,31 మార్చి 2024



# తనిఖీల్లో రూ.1.06లక్షలు నగదు స్వాధీనం

## ఉంగుటూరు ఆర్వో ఎన్ ఎస్ కె ఖాజవలి

**ఏలూరు/గణపవరం,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న క్రమంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం లో అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఉంగుటూరు నియోజక వర్గ ఎన్నికల అధికారి,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె.ఖాజావలి వెల్లడించారు. శనివారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జరిపిన తనిఖీల్లో రూ.1,06,000 రూపాయల నగదు సిజ్ చేసినట్లు ఆయన తెలిపారు. స్వాధీన పరచుకున్న నగదును స్ట్రాంగ్‌రూమ్‌లో అప్పగించడమైన దన్నరు. నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగతుందని హెచ్చరించారు.



# మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన

- రవాణా, విక్రయం, వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు
- నార్కో టిక్స్ కో-ఆర్డినేషన్ సమావేశంలో


### జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్‌పి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఎదుర్కొనే అనారోగ్య సమస్యలపై ప్రజలతోపాటు యువతకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. శనివారం స్ధానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్(ఎన్ సిఓఆర్ డి) జిల్లాస్ధాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.గంజాయి నియంత్రణడ్రగ్స్అక్రమరవాణా తదితర అంశాలపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను రవాణ, విక్రయం వినియోగించే వారిపై తీసుకునే చట్టపరమైన చర్యలపై అవగాహన కల్పించడంతోపాటు మానసిక వైద్యులు,ఇతర వైద్యులతోమాదక ద్రవ్యాలవినియోగం మూలంగా కలిగే ఆరోగ్యపరమైన సమస్యలు, పరిణామాలు, అనర్ధాలను తెలియజేప్పేం దుకు ఎన్నికల అనంతరం కళాశాలల్లో ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా మాదక ద్రవ్యాలను రవాణా చేసిన,కలిగివున్న, సేవించినా, చట్టపరమైనచర్యలుతప్పవని హెచ్చరించారు. సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్.సూర్యచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి,అక్రమ రవాణా వినియోగం నియంత్రణలో భాగంగా 131కేసులకుసంబంధించి అనుమానస్పద షీట్లను తెరవడం జరిగిందన్నారు.వారిలో78మంది వినియోగదారులు,39మంది విక్రయ దారులు వున్నారన్నారు.ఈ సెక్షన్ ప్రకారం విద్యార్ధులు తదితరులు గంజాయి సేవిస్తే ఒక ఏడాది జైలుశిక్ష లేదా 20 వేలు రూపాయలు జరిమానా విధించబడతాయన్నారు. ఈసమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలోకి గారపాటి చౌదరి?

### ఇండిపెండెంట్ గానా? 'పార్టీ' అభ్యర్ధి గానా? లేక బిజెపి పెద్దల జోక్యంతో మౌనం వహిస్తారా?



**ఏలూరు,సూర్యబ్యూరో :** ఏలూరు పార్లమెంటు పరిధిలో బిజెపి రాజకీయం రసకందాయంలో పడింది.ఏలూరు బిజెపి ఎంపీ సీటు కోసం ఎదురుచూసిన ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతా రామాంజనేయ చౌదరి రాజకీయ భవిష్యత్తు ఏమిటి అనే అంశంపై చర్చోప చర్చలు జరుగుతున్నాయి. ఆయనను ఇండిపెండెంట్ అభ్యర్ధిగా పోటీ చేయమని ఆపార్టీ కార్యకర్తలు, నాయకులు కొందరు ఒత్తిడి చేస్తున్నట్టు సమాచారం.పార్టీని బూత్ స్ధాయి నుండి పటిష్టం చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కార్యక్రమాలను వేలాది హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం చేసి, పార్టీగీటు దాటకుండా, పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూ.చ. తప్పకుండా అమలు చేసినప్పటికీ, తీరా ఎన్నికల సమయంలో సీటు ఇవ్వకుండా చేయడం పట్ల గారపాటి అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏలూరులో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించిన సందర్భంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి వచ్చిన బిజెపి కార్యకర్తలు, నాయకులు పార్టీ అధిష్టానం తన వైఖరిని మార్చుకొని గారపాటి చౌదరికి సీటు ఇవ్వాలని కోరారు. కొందరైతే బిజెపి అధిష్టానం సీటుఇవ్వకపోతే ఇండిపెండెంట్ అభ్యర్ధిగా పోటీ చేసి ఏలూరు జిల్లా అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఏలూరుజిల్లాలో యువతీ, యువకులకువిద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాల పైన,పోలవరంప్రాజెక్టు పైన,పేదలు, గిరిజనులు, మహిళలు కళాకారుల సమస్యలపైన స్పష్టమైన అవగాహన కలిగి, వాటి పరిష్కారానికి పలు ప్రణాళికలు రూపొందించిన గారపాటికి సీటు ఇవ్వకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. అసలు ఆయన సీటు అడగడం ఏమిటి? పిలిచి ఇవ్వాల్సింది కదాఅనికూడా ఆత్మీయ సమావేశంలో ఒకరిద్దరు వక్తలు పేర్కొన్నారు. 16 సంవత్సరాల నుండి తపన ఫౌండేషన్ ద్వారా కోట్లాది రూపాయల ఖర్చు చేసి, ఆపదలో ఉన్నవారికి, అవసరాలలో ఉన్నవారికి, మహిళల స్వయం ఉపాధికి, పలు ఆలయాల పున ప్రతిష్టలకు జిల్లాలో లెక్క లేనన్నిసేవా కార్యక్రమాలుగారపాటి సీతారామాంజనేయ (తపన) చౌదరికి ఎంపీ సీటు ఇవ్వకపోవడం ఏమిటని ఆపార్టీ కార్యకర్తలు చర్చించుకుంటు న్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికీఆయనఎన్నికల బరిలో ఇండిపెండెంట్ గా నిలవాలని స్వయంగా, ఫోన్లద్వారా,వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా పలువురుకోరుతున్నారు.ఈపరిస్థితులలో 'పార్టీ' అభ్యర్ధిగా నిలబడడానికే ఇంకా ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది. లేకుంటే ఇండిపెండెంట్‌గా బరిలోకిదిగితే ఎలా ఉంటుందనే అంశంపై ఏప్రిల్ 4వ తేదీ తర్వాత స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈలోపుగా బిజెపి అధిష్టానం జోక్యంచేసు కుంటే పరిస్థితులు మారే అవకాశాలుకూడా ఉన్నట్టు తెలుస్తోంది.

## రాక్షసుడిని రాష్ట్రం నుంచి తరిమికొడదాం

### పల్లె పోరులో కూటమి అభ్యర్ధి బొలిశెట్టి శ్రీనివాస్



**పెంటపాడు, మేజర్ న్యూస్:** బీ రాక్షసుడు పాలనలో రాష్ట్రం విచ్ఛిన్నమైందని కనీసం రాజధాని కూడా లేని రాష్ట్రంగా విచ్ఛిన్నం చేసిన జగన్ ను తరిమి కొడదామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెంటపాడు లో పల్లెపోరు భాగంగా శనివారం రెండో రోజు ఇంటింటికి సమస్యలు అడిగి తెలుసుకుంటూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్డు లేక తాము ఇబ్బంది పడుతున్నామని మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలో వచ్చిన వెనువెంటనే రోడ్లన్నీ సుభిక్షం చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నిర్వీర్యం చేసి వారి ఎదుగుదలను అడ్డుకున్నాడని, ఎస్సీలపై వారి నాయకులే దాడులు చేసి చంపేసిన ఘటనలుగా ఉన్నాయని వివరించారు. తనపై చేస్తున్న అవినీతి ఆరోపణలకు ఆయన స్పందించారు. అవినీతి విషయంలో నువ్వు కుల దైవంగా భావించే పట్టంపాడులోనే ఇద్దరం ప్రమాణం చేద్దామని,నువ్వు అవినీతి చక్రవర్తివని నాపై అబాండాలు వేయడం మంచిది కాదని సూచించారు. చింతలపూడి కి చెందిన జనసేన నాయకులు మేకా ఈశ్వరయ్య జనసైనికులతో కలిసివచ్చి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, కొనకళ్ళ హరినాథ్, చలపతి వెంకటరావు దాసరి అప్పన్న రాంప్రసాద్ చౌదరి వర్తనపల్లి కాశి జనసైనికులు టిడిపి నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందిస్తున్న విజ్ఞాన్ స్కూల్

### ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు





**కైకలూరు, మేజర్ న్యూస్:** ఉన్నతమైన, నాణ్యమైన విద్యను అందిస్తూ జిల్లాలోనే ప్రథమ స్ధానంలో నిలుస్తూ ఉన్నత శిఖరాలు అందిరోహిస్తున్న విజ్ఞాన్ సంస్థకి అభినందనలు మరియు 16వ వసంత యాన్యూవల్ డే సెలబ్రేషన్ శుభాకాంక్షలని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు.

విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారి ఆహ్వానం మేరకు కైకలూరు లో విజ్ఞాన్ పాఠశాల ఆవరణలో జరుగుతున్న యాన్యూవల్ సెలబ్రేషన్ వేడుకకు ముఖ్య అతిధిగా పాల్గొని ఈ పాఠశాల ఒక మాతృక సంస్థ గా ఎంతో మందిని ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దిదని, పాఠశాల యొక్క మూలాలు మా, నా తో మొదలై విజ్ఞాన్ సంస్థగా రూపుదిద్దుకున్నదని, ఈ విజ్ఞాన్ సంస్థ ఎదుగుదలకు నిరంతరం, నిర్వీరామంగా అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కి, అధ్యాపక బృందానికి, ఉపాధ్యాయ బృందానికి అభినందనలని అలాగే విద్యకు వైద్యానికి ముఖ్య మంత్రి జగన్ పెద్ద పీట వేసి, ప్రతి పేదవాని పిల్లలు ఇంగ్లీష్ మీడియం లో చదివి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించేలా చెయ్యటం తో పాటు ప్రతి పేదవాని వైద్యం ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య శ్రీ యొక్క పరిధి 5 లక్షల నుంచి 25 లక్షలకు పెంచి ఆరోగ్య భరోసాను కల్పిస్తున్నారని ఇలా అన్ని విధాలా పేదవాడి ఆర్ధిక అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న జగన్ ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుకొల్లు శాంతి స్కూల్ కరస్పాండెంట్ చన్నంశెట్టి కృష్ణ, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ గరుగుబిల్లి పాండు రంగారావు, ప్రిన్సిపల్ లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయనీయులు, విద్యార్థి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కేటగిరీ ఓటర్లకు సౌకర్యాలు

### -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికల ఓటింగ్ సమయంలో ప్రత్యేక కేటగిరీకి చెందిన దివ్యాంగులు, సీనియర్ సిటీజన్లు, ట్రాన్స్‌జండర్ ఓటర్లకు అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ ను పకడ్బందీగా అమలు చేయడం ద్వారా,ఎక్కడాఎంసిసి ఉల్లంఘనజరగకుండా చూస్తున్నామన్నా రు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,463 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సమయంలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నిరకాల ఏర్పాట్లనుసంబంధిత ఏఆర్వోల ద్వారా సిద్ధం చేయడం జరుగుచున్న దన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కొన్ని కుర్చీలు, వీల్ చైర్లు, హాండ్ హోల్డ్ వాకింగ్ ర్యాంపుల సదుపాయాల కల్పన తోపాటు,ఎన్జీవో సంఘాల నుండి స్వచ్ఛంధ సేవా కార్యకర్తలు,ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. స్కౌట్ గైడ్‌ల సేవలను అందుబాటులో ఉండేలా చూస్తున్నామన్నారు. హోమ్ ఓటింగ్ కు సంబంధించి మంచానికి పరిమితమైన,85 ఏళ్లు దాటిన వారి డేటాను,పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని విభిన్న ప్రతిభావంతులైన ఓటర్ల డేటా సేకరణ త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# వర్మే నరసాపురం ఎంపీ బిజెపి అభ్యర్ధి

### -రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ పాకా సత్యనారాయణ స్పష్టీకరణ



**భీమవరం,మేజర్‌న్యూస్ :** నరసాపురం పార్లమెంట్ అభ్యర్ధిగా భూపతిరాజు శ్రీనివాస్ వర్మనేనని, ఆరు నూరైనా వర్మ ఎంపిక మారదని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ పాకా సత్యనారయణ అన్నారు. భీమవరం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపి స్థానాలను మాత్రమే కూటమి నిర్ణయమని, అభ్యర్థులపై జాతీయస్థాయిలోతీసుకునేపొత్తుధర్మాన్ని పాటించాలని, అభ్యర్థుల మాటలు చెల్లవని, అవన్నీ అధిష్టానం నిర్ణయమని అన్నారు. బిజెపిలో ఒక్కసారి సీటు ప్రకటించాక మార్చడం అనేది జరగదని, నర్సాపురం ఎంపి అభ్యర్థిగా శ్రీనివాస్ వర్మ పోటీ చేయడం తధ్యం అని అన్నారు. ఇప్పటికే అభ్యర్థులను జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, తాము కలిశామని,వర్మ, కూటమి విజయానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన మహిళ మోర్చ మహిళలు, మహిళ సంఘాలైన అంగన్ వాడి లను కలవాలని, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను చూపాలని సూచించారు. కూటమి ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో విజయం ఖాయమని, ఇప్పటికే ప్రచారం ముమ్మరం చేశామని అన్నారు.– జిల్లా మహిళ మోర్చ కమిటీ – జిల్లా మహిళ మోర్చ కమిటీ ఎన్నిక జిల్లా మహిళ మోర్చ నూతన కమిటీను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ, వైస్ ప్రెసిడెంట్ కేడి కిరణ్మయి,నడింపల్లి లీలా, ఉప్పలపాటి శ్రీదేవీ, పదాల కావ్య రెడ్డి, అలుగు ప్రమీల,చల్లా కృష్ణ తులసి, సెక్రటరీ కుచేర్లపాటి భారతి,పి శ్యామల గౌరీ,బి నీల కృష్ణ, గన్నాబత్తుల సత్యవతి, జనరల్ సెక్రటరీ ఏం శిరీష కుమారి, వై వెంకట లక్ష్మి, కోశాధికారి ఏం మమత అనురాధ లతోపాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఎన్నుకున్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో మహిళా సాధికారత సాధ్యం

### మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలతో మహిళా సాధికారత సాధ్యపడుతుందని మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్య నారాయణ అన్నారు. శని వారం పెనుమంట్ర మండలం వెలగలేరు లో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి అరాచక పాలన పోవాలంటే సైకిల్ పాలన రావాలని జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి చట్ట సభలకు పంపించాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ప్రజలను కోరారు. వైసిపి ప్రజాస్వామిక పాలనలో అన్ని వర్గాల ప్రజలు మానప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని భయపడుతూ బ్రతుకు చాలించారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ బాటలో నడిచి వైసీపీ పాలనను నుండి పారద్రోలాలని ఆయన పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్ లకు వాలంటీర్లు తాయిలాలను అందించటమే గాక వైసీపీ కార్యకర్తల పనిచేయడం సరికాదన్నారు. ప్రజా ధనాన్ని గౌరవ వేతనంగా తీసుకుని పార్టీలకు కొమ్ము కాయడం సరికాదని హితవు పలికారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండవలసిన వాలంటీర్లు పార్టీ ప్రచారంలో పాల్గొనడం హేయమైన అభివర్ణించారు.ఓటమి భయంతోనే శాసనసభ్యుడు రంగరాజు బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, టిడిపి మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, సెక్రెటరీ గూడూరు మురళి, జనసేన మండల అధ్యక్షులు కోయా వెంకట కార్తిక్, ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ,మాజీ ఏఎంసీ అధ్యక్షులు సానబోయిన గోపాలకృష్ణ, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వెలగల బులి రామరెడ్డి, మండల తెలుగు యువత తమనంపూడి శ్రీరామ దుర్గారెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షులు సత్తి భీమేశ్వర రెడ్డి, బయ్యే బాలాజీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సులు లేని నాటు తుపాకీలు స్వాధీనం



**కైకలూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి వారి ఆదేశాల మేరకు , డీఎస్పీ ఈ శ్రీనివాసులు కైకలూరు రూరల్ సీఐ బి.క్రిష్ణ కుమార్ పర్యవేక్షణలో రూరల్ ఎస్ఐ గటి రామకృష్ణ వారి సిబ్బంది సహాయంతో కైకలూరు మండలం రామవరం గ్రామంలో వేరు వేరు ప్రదేశాలు వద్ద ఎలాంటి లైసెన్స్ అనుమతులు లేకుండా నాటు తుపాకిని కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. చేసిన ఎస్సై రామకృష్ణ నాటు తుపాకీతో సంచరిస్తున్న ప్రవీణ్ స్మిత్ తండ్రి ఆశీర్వాదం క్యాథలికి క్రిస్టియన్ శంకరాపురం, విల్లుపురం, తమిళనాడు రాష్ట్రం రాష్ట్రానికి చెందిన వ్యక్తులు గుర్తించారు.ఎడ్విన్ జాయ్ తండ్రి రాతిన స్వామి వయస్సు 22 ఎస్సై టి.రామకృష్ణ అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించడానికే వర్క్ షాప్‌లు

### -రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టీస్ బి.కృష్ణమోహన్




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** న్యాయ విజ్ఞానాన్ని పొందడానికి వర్క్ షాప్ లు న్యాయమూర్తులకు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టీస్ బి.కృష్ణమోహన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమకుమార్ అధ్యక్షతన జిల్లాలోని న్యాయమూర్తులకు వివిధ అంశాలపై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి,పశ్చిమ గోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టీస్ బి. కృష్ణమోహన్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టీస్ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ న్యాయ అధికారాలకు చట్టం స్థూలమైన మరియు విధానపరమైన ఎప్పటికప్పుడు అవసరమని భావించే ఇతర మంచి న్యాయ విజ్ఞానంతో సన్నద్ధం చేయడానికి వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవర్క్ షాప్ నందు రిసోర్స్ పర్సన్స్ గా సీనియర్ న్యాయవాదులైన వై.వి.రవిప్రసాద్,మజ్జి సూరిబాబు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతి,రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి ఎన్.సాల్మన్ రాజు పాల్గొని పార్టిషన్, మోర్టిగేజ్, మనీ, డిక్లరేషన్,ఇంజక్షన్ చట్టాలు ఎప్పటికప్పుడు మారుతున్న సవరణలపైన అవగాహన సదస్సులో న్యాయ మూర్తులకు వివరించడం జరిగింది. తొలుత రాష్ట్ర హైకోర్టు జడ్జి శ్రీజస్టీస్ బి.కృష్ణమోహన్‌జిల్లా కోర్టు ప్రాంగణంనందు పోలీస్ గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్,మొదటి అధనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్ ఏలూరు బార్ అసోషియేషన్ సభ్యులు ఎ.విజయ్ కుమార్,న్యాయవాదులు తదితరులు స్వాగతం పలికారు. తదనంతరం కక్షిదారుల సౌలభ్యంనిమిత్తం ఏర్పాటు చేసిన లిఫ్టును అలాగే సౌర విద్యుత్ ను,కోర్టు హాలు నందు ఏర్పాటు చేసినటువంటి ఎయిర్ కండిషన్స్‌ను జస్టీస్ బి.కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# 23 మంది సెక్టార్ ఆధికారులకు శిక్షణ

## -రిటర్నింగ్ అధికారి,జేసి లావణ్యవేణి



**దెందులూరు,మేజర్‌న్యూస్ :** దెందులూరు తహశీల్దార్ వారి కార్యాలయంలో అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 23 మంది సెక్టార్ ఆధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్,బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్, వివిఎం ప్యాట్ల వినియోగంపై శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు రిటర్నింగ్ అధికారి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. వాటిని ఉపయోగించి ఎన్నికల నిర్వహణ తదితర అంశములపై శిక్షణ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో దెందులూరు,పెదపాడు,ఏలూరు రూరల్, పెదవేగి తహసిల్దార్ లు,ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పన చెరువు గ్రామంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**పొడూరు మేజర్ న్యూస్:** మండలంలో అప్పన చెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం జోరుగా సాగింది, నియోజక సమన్వయకర్త కొలుకులూరి అర్జునరావు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయినావెంటనే 5000 రూపాయలు ప్రతి పేద కుటుంబానికి ఇస్తారని అర్జునరావు అన్నారు, జిల్లా కార్యదర్శి ఎలమర్తి మోహనరావు,కాంగ్రెస్ నాయకులు గంటా నరసింహామూర్తి ,రత్నం, చైతన్య ,గోపాలరావు ,దొండపాటి ప్రసాద్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

### -3 నుండి పెన్షన్లు పంపిణీకి సన్నహాలు

### -జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** త్రాగునీటి ఎద్దడిలేకుండా ప్రజలకు త్రాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి శనివారం ఎంపిడివోలు తదితరులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో త్రాగునీటి ఎద్దటి నివారణ,ఉపాధిహామీ తదితర అంశాలపై తీసుకోవల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా త్రాగునీటి ఇబ్బంది వుందో అధికారులు ముందుగానే తెలుసుకోని సమస్యను పరిష్కరించాలన్నారు. నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు యుద్ధప్రాతిపధికన అత్యవసర మరమ్మత్తులు చేసేందుకు మండల పరిషత్ నిధులు వినియోగించుకోవాలన్నారు. ఎక్కడా త్రాగునీటి సమస్య ఉత్పన్నంకాకుండాసంబంధితఅధికారులుతగు చర్యలుతీసుకోవాలన్నారు. వేసవి నేపద్యంలో వేడిగాలులు వీచే పరిస్థితులు ఉన్నందున అందుకు తగు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఎటువంటి ప్రచారాలకు తావులేని రీతిలో చలివేంద్రాలకు ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ పనులను మధ్యాహ్నం లోపుగానే పూర్తిచేసుకునేలా ప్రణాళిక అమలు చేయాలన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నియమావళి అనుసరిస్తూ ఏప్రిల్ నెల సామాజిక పెన్షన్ చెల్లింపులు ఏప్రిల్ 3వతేదీన అందించబడతాయన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ,జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్.సుబ్బారావు, డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయరాజు, డ్వామా పిడి ఎ.రాము,ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపిలోకి చేరికలు



**పెనుగొండ, మేజర్‌న్యూస్:** పెనుగొండ మండలం ములపర్రు గ్రామం నుండి సుమారు 50 మందివైయస్సార్సీపి పార్టీలోకి చేరారు.ములపర్రు పుల్లిల్ల వారి పేట సంఘ సభ్యులు తూర్పుపాలెంక్యాంపు కార్యాలయం లో మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట శాసనసభ్యులు శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు చేతుల మీదుగా వైయస్సార్సీపి పార్టీ కండువా కప్పించుకున్న ములపర్రు పుల్లిల్ల వారి పేట సంఘ సభ్యులు సరెళ్ళ రమేష్, ఊడి రమేష్, ఇట్ట స్వామి దాసు, పులిల్ల కొండయ్య, కేసరపల్లి గిరి రవీంద్ర, నంది శీను, విపర్తి సుందర్రావు, (ఊడి కిషోర్, వార్డు నెంబర్), ఊడి నాగేశ్వరరావు, ఇట్ట పూర్నాజీ, కటికిదల ప్రసాదు, మంద దావీదు, నంది హేమంత్, ఊడి కోటేశ్వరరావు, ఊడి మనోజ్ కుమార్, కోటి రామారావు, కోట శివయ్య, ఇట్టా సారధి, కోటి రాజు, కేసరపల్లి నవీన్, కటికదల గోపి, కటికదల రవి, కేసరపల్లి గంగాధర్, ఊడి చైతన్య కేసరపల్లి శ్రీను పాల్గొన్నారు.

# మూగజీవులకు త్రాగునీటి వసతి కల్పించండి : డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** త్రాగునీటి కోసం మూగజీవులు గ్రామాలలో ఇబ్బంది పడుతున్నాయని జంతువులకు త్రాగునీటి వసతి కల్పించి జంతువులను ఆదుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జరిచేసారు. శనివారం తన కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు డీపీఓ చేసారు. వేసవి తాకిడి ఎక్కువగా ఉండడం,భూగర్భ జలాలు తగ్గడం, గ్రామాలలో చెరువులు నిండుకుండడం వలన సమస్య జటిలంగా మారిందని గ్రామాలలో మూగజీవుల కోసం ఏర్పాటు చేసిన త్రాగునీటి తొట్టెలను పునరుద్దరించి జంతువుల కోసం త్రాగునీటి వసతి కల్పించాలని అన్నారు. చెత్త,ఎండుటాకులు, మురికితో ఉన్న తొట్టెలను శుభ్రపర్చి నీటితో నింపాలని ఇది వేసవి ప్రణాళికలో భాగమని గుర్తుచేసారు. లైవ్ స్టాక్ రికార్డు ప్రకారం జిల్లాలో 2 లక్షల ఆవులు,5లక్షల గేదలు,ఐదున్నర లక్షల గొర్రెలు, 2లక్షల మేకలు ఉన్నాయని గుర్తుచేస్తూ పాడి పశువులు మనజాతి సంపదని,పల్లె సంస్కృతిలో భాగమైన పశువులను సంరక్షించే భాధ్యత అందరిదని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని డి.యల్.పి.ఓలు, విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

## చిన్న వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ద్వారకాధీశుని ఆలయ హుండి లెక్కింపు శనివారం ఉదయం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు తో ప్రమోద కళ్యాణమండపంలో హుండీ లెక్కించ గా 17 రోజులకు గాను భక్తులు సమర్పించిన నగదు రూపేణా రూ 1 కోటి 52 లక్షల 94 వేల 247 లు కానుకలు రూపేనా బంగారం 320 గ్రాములు వెండి 3 కేజీల 392 గ్రాములు అలాగే పాతవి 500 (7),1000 (3)2000(14) వెరశి 36 వేల 500 లభ్యమైనట్లు అలాగే విదేశీ కరెన్సీ కూడా లభ్యమైనట్లు ఆలయ ఈ ఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు.ఈ క్రమంలో ఆలయ ఏఈవో లు సూపర్నెంట్ లు అన్ని విభాగాల సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో విఆర్ఓ పుల్లారావు మృతి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** గుండె పోటుతో టి.నరసాపురం-2 విఆర్ఓ పుల్లారావు (48) మృతి చెందిన విషాధ ఘటన శనివారం కె.జగ్గవరంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపినవివరాల ప్రకారం పుల్లారావు శనివారం తెల్లవారుఝామున అస్వస్థతకు గురికావడంతో చింతలపూడి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. అయితే అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్ నిర్ధారించారు. కాగా ఆయన స్వగ్రామం కె.జగ్గవరంలో అంత్యక్రియలు నిర్వహించారు. తహసిల్దార్ శుభాష్ సిబ్బందితో వచ్చి పుల్లారావు మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి గత 16 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ మంచి పేరు తెచ్చుకొన్నాడని ఆయన సేవలను కొనియాడారు. విఆర్ఓ భార్య,ఇద్దరు సంతానం వున్నారు.

# సమస్యాత్మక పోలింగు కేంద్రాలలో ఎక్కువ శాతం పోలింగ్

### -జేసి,ఉండి ఎన్నికల రిటర్నింగు అధికారి ప్రవీణ్ ఆదిత్య



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ వశిష్ఠ కాన్ఫరెన్స్ హాలు నందు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉండి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన అసిస్టెంటు రిటర్నింగుఅధికారులు,సెక్టార్ అధికారులు, ఉప తహశీల్దార్లు,అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు(ఎ.ఎల్.ఎం.టి.ఎస్) లతో శనివారం ప్రీ-పోలింగుపై శిక్షణ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలోని సెక్టోరల్ అధికారులు ప్రతి పోలింగు కేంద్రాన్ని తప్పక 3 సార్లు తనిఖీ చేసి,లొకేషన్,రూట్ మ్యాప్‌ను పరిశీలించాలన్నారు. 2019 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి పోలింగు కేంద్రంలో ఎంత శాతం ఓటింగు నమోదు అయ్యింది, కొన్ని పోలింగు కేంద్రాల్లో ఓటింగు శాతం ఎందుకు తగ్గింది ముందుగా కారణాలు తెలుసుకుని సాధారణ ఎన్నికల్లో సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగు కేంద్రాల్లో ఓటింగు శాతం పెరిగేలా ప్రణాళికలు రూపొందిచాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉండి అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంటు రిటర్ననింగు అధికారులు,సెక్టార్ అధికారులు, ఉప తహశీల్దార్లు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు (ఎ.ఎల్.ఎం.టి.ఎస్.లు), తదితరులు పాల్గొన్నారు.

## నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ అభ్యర్థి



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడును శనివారం ఆయన నివాసంలో నర్సాపురం పార్లమెంట్ కూటమి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీలు బలపర్చిన బిజెపి ఎంపి అభ్యర్థిగా తనకు కేటాయించారని ఈ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని రామ్మోహన్ నాయుడును శ్రీనివాస్ వర్మ కోరారు.ఈసందర్భంగా కొంతసేపు వీరు ఇరువురు నర్సాపురం నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఏకాంతంగా చర్చించారు. అనంతరం శ్రీనివాస్ వర్మనుకు శాలువా కప్పి రామ్మోహన్ నాయుడు చిరు సత్కారం చేశారు. మూడు పార్టీలు ఉమ్మడిగా పోటీ చేస్తున్నందునతమ సంపూర్ణ మద్దతుఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పులపర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, గునిసెట్టి శ్రీనివాస్,మునుకోటి వెంకటేశ్వరరావు,కంచర్ల నాగేశ్వరరావు, జోశ్యుల విశ్వప్రతాప్, మోచర్ల శిరీష, గన్నాబత్తుల సత్యవతి తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలి : డీపీఓ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా బూత్ లెవెల్ ఆఫీసర్స్, క్షేత్రస్తాయి సిబ్బంది సహకరించాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎన్నికల అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం (ఏ.సి65) రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి అధ్యక్షతన బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్తాయి సిబ్బందితో జరిగిన బూత్ లెవెల్ అసోసియేషన్ గ్రూపు (బ్యాగ్) కార్యక్రమానికి స్వీప్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన పౌరులందరు ఓటు హక్కు వినియోగించుకునే దిశగా జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో 1625655 ఓటర్లు ఉంటే ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 232302 ఓటర్లు ఉన్నారని వీరిలో అనేక కారణాల వలన 147 మంది హెూమ్ వోటింగు వినియోగించవచ్చని ఇక అంచనాకి వచ్చినట్టు చెప్పారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్బారావు,కార్పొరేషన్ కమీషనర్ ఎస్.వెంకట కృష్ణ మాట్లాడుతూ వాట్సాప్ మెసేజ్,ఫొటోలు ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన,ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సాప్ నెంబరుకు పంపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు అర్బన్ తాసిల్దార్ ఎం.ముఖర్జీ అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమ ఫలాల ఘనత వైసిపిదే

### - ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు



ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైసిపి దేనని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కోమర్రు గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్ర 32వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను , పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఘంటా సంధ్య , వైస్ ఎంపీపీలు చోప్పర్ల సునీత , రాచూరి రాధ , సర్పంచ్ కూనపురెడ్డి శ్రీ సాయి కృష్ణ , గణేశుల సురేష్ , కొడవళ్ళ పూర్ణచంద్రరావు , కొడవళ్ళ రాంబాబు , పట్టపు శ్రీనివాసరావు , గొరిపత్తి సత్యనారాయణ , తూము నాగసుబ్బారావు , కూనపురెడ్డి గంగాధర్ రావు , కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళలు ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలికారు.

### భీమడోలు బస్టాండ్‌లో

# మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించాలి




**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు బస్టాండ్ లో గల మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించాలని, దీనికోసం పాడైపోయిన బోరుకు రిపేరు చేయించాలని ప్రయాణికులు%ం% కోరుతున్నారు. ఏలూరు జిల్లాలో ముఖ్యమైన బస్టాండ్ లలో భీమడోలు ఒక్కటి. దూర ప్రాంతాల నుంచి, జిల్లా పరిసర ప్రాంతాల నుంచి ద్వారకా తిరుమల దేవస్థానానికి పెద్ద ఎత్తున యాత్రికులు వస్తుంటారు. వీరు ద్వారకాతిరుమల వెళ్ళేందుకు భీమడోలు బస్టాండ్ కు తప్పనిసరిగా రావాల్సిన ఆవశ్యకత ఉంది. ఇదే కాకుండా హైదరాబాదు, విజయవాడలనుంచి రాజమండ్రి,ఆపె ప్రాంతాలకు వెళ్లేప్రయాణికులు సాధారణంగా తెల్లవారుజాము ప్రాంతంలో భీమడోలు చేరుకుంటారు. విజయవాడ -రాజమండ్రిల మధ్య ప్రయాణం చేసే బస్సు ప్రయాణికులు ఇతర ప్రాంతాలలో మరుగుదొడ్లు లేనందువల్ల, భీమడోలు బస్టాండ్ వద్ద గల మరుగుదొడ్ల సౌకర్యాన్ని వినియోగించుకుంటారు. ఈ బస్టాండ్ లోనికి బస్సుల రాకపోకలను తెలంగాణ ,ఆంధ్రా రాష్ట్రాలకు చెందిన ఆర్టీసీ వారు చేపడతారు. బస్టాండ్ నిర్వహణ ను ద్వారకాతిరుమల దేవస్థానం దత్తత తీసుకొని నిర్వహిస్తున్నారు. గత మూడు రోజుల కాలంగా బస్టాండ్ లోని బోరు పాడయింది. దీనితో నిర్వాహకులు మరుగుదొడ్ల నిర్వహణకు నీటి సౌకర్యం లేని కారణంగా మరుగుదొడ్లకు తాళాలు వేశారు. వాటర్ లేదు అని బోర్డు పెట్టారు. ఈ విషయం తెలియని పలువురు దూర ప్రాంత ప్రయాణికులు తమ మరుగుదొడ్ల అవసరాలు తీర్చుకునేందుకు భీమడోలు బస్టాండ్ కు వచ్చి, అక్కడ సౌకర్యాలు లేని కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏలూరు జిల్లా సిఐటియు అధ్యక్షులు ఆర్.లింగరాజుసమస్య గురించి యాజమాన్యానికి %ఆ%తెలియజేసినట్లు తెలిపారు. దీనిపై భీమడోలు బస్టాండ్ కు చెందిన బాధ్యులను వివరణ కోరగా బోరు పాడైన కారణంగా మరుగుదొడ్లకు నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారి దృష్టికి తీసుకు వెళ్ళామని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## ఓట్ల కోసం మా కాలనీలోకి రావద్దంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన స్థానికులు




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎన్నికలు సమీపించడంతో ఏలూరులోని ఓ కాలనీవాసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ గత కొద్ది రోజుల నుండి మీడియాలో వైరల్ అవుతుంది. వివరాల్లోకి వెళ్తే ఏలూరు స్థానిక శాంతినగర్ 7 వ రోడ్డు కాలనీవాసులు ఏ రాజకీయ పార్టీ నాయకులు తమ వీధిలోకి ఓట్లు అడగడానికి రావద్దని 20 ఏళ్ల నుంచి తమ కాలనీ ఎవరూ పట్టించుకోలేదని, ఓట్ల కోసం తప్ప గెలిచిన తర్వాత కాలనీలో సమస్యల వైపు తొంగి చూసిన వారే లేరని ముఖ్యంగా డ్రైనేజీ సమస్యతో రోగాల పాలు అవుతున్నామని అందుకోసమే ఈ ఫ్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కొప్పాకలో కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ట



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో ఎర్రచెరువు గట్టు మీద శ్రీ హనుమత్, సీతా, లక్ష్మణ సమేత కోదండ రామస్వామి వార్ల ఆలయ విగ్రహ, ధ్వజ, శిఖర పరివార అభినవ ప్రతిష్ట మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు ప్రత్యేక పూజలు అనంతరం ప్రతిష్ట మహెూత్సవాన్ని నిర్వహించారు . దెందులూరు ఎమ్మెల్యే శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి ఈ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొప్పాక సొసైటీ అధ్యక్షులు చల్లగొల్ల వెంకటేశ్వరరావు, రత్నకుమారి దంపతులు ఆలయానికి ధ్వజ స్తంభాన్ని బహుకరించారు. తపన ఫౌండేషన్ అధినేత గారపాటి చౌదరి ఈ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దూర ప్రాంతాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** 'ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటా మని పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. పెదవేగి మండలం రాయన్నపాలెంలో వివిధ రాజకీయ పార్టీలు, పలువురు గ్రామస్తులకు శనివారం ఏర్పాటు చేసిన సదస్సులో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించారు.

ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగితే ఓటింగ్ శాతం పెరుగుతుందన్నారు. ఎక్కడాకూడా వివాదాలు, ఘర్షణలు జరుగ కుండా ప్రతిఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలని ఆయన సూచించారు. ఓటింగ్ ప్రశాంతంగా జరగాలంటేఅందరిభాగస్వామ్యం అవసరమని. ఎవ్వరికివారు ఎన్నికలకు స్వచ్ఛందంగా సహకరించా లని ఆయన పేర్కొన్నారు. ఎన్ని చెప్పినా తమ ప్రవర్ధనను మార్చు కోకపోతే చట్టం ముందు దోషిగా నిలవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్నికల నియమ, నిబంధలకు లోబడి ప్రవర్తించాలని, లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.